ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ **కోనసీమ** జిల్లా వార్తలు

శుక్రవారం 2 మే 2025 | 5

అమలాపురం **ఉష్ణోగ్రతలు**
గరిష్ఠం : 35(గురువారం)
కనిష్ఠం : 28



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు దంపతులు 6

మురమళ్లకు బ్రహ్మోత్సవ శోభ



ఆలయంలో స్వామి,అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

ఘనంగా మేడే

జిల్లావ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా మండలాల్లో కార్మికులు ర్యాలీలు చేపట్ట గా పలుచోట్ల జెండాలు ఆవిష్కరించారు. 7



అమలాపురంలో ఖాకీ చొక్కా ధరించి మేడే వేడుకల్లో పాల్గొన్న అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



కొత్తపేటలో మేడేను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



పి.గన్నవరంలో కార్మిక సంఘ నాయకుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

ఆశలు.. గల్లంతు!



డీసీసీబీ పీఠం జనసేనదే..

- ఇంతకాలం టీడీపీకేనని నిర్ణయం
- చివర్లో అనూహ్య మార్పు
- పశ్చిమ డీసీసీబీ టీడీపీ..
- తూర్పు జనసేనకు పంపకాలు
- రెండ్రోజుల్లో అధికారిక ప్రకటన
- పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డికి ఛాన్స్!
- నిరాశలో టీడీపీ ఆశావహులు
- కోనసీమకు డీసీఎంఎస్ చైర్మన్
- ఇద్దరు టీడీపీ నేతల పరిశీలన

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవీ పంపకం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. ఆఖర్లో అనూహ్యంగా ఈ కీలక పదవిని జనసేన ఎగరేసుకుపోయింది.ఈ కుర్చీ టీడీపీ తీసుకోవాలని తొలుత నిర్ణయం జరగ్గా ఆఖరి నిమిషంలో సమీకరణాలన్నీ మారిపోయాయి. టీడీపీకి బదులు జనసేనకు డీసీసీబీ ఇచ్చేయాలని నిర్ణయం జరిగింది. పశ్చిమ డీసీసీబీ టీడీపీ, తూర్పుగోదావరి డీసీసీబీ జనసేన తీసుకునేలా ఎట్టకేలకు నిర్ణయించారు. జనసేన నుంచి పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డికి పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.అటు చైర్మన్ కుర్చీ టీడీపీదేనని ఇంతకాలం భావించిన ఆశావహులు తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారు. ఎమ్మెల్యేల వద్ద నిట్టూర్చుతున్నారు. కాగా డీసీఎంఎస్ చైర్మన్ పదవికి కోనసీమ జిల్లాకు చెందిన ఇద్దరు టీడీపీ నేతల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఆఖర్లో అనూహ్యంగా..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుర్చీ అంటే అదో హోదా. రాష్ట్రంలో అతిపెద్ద డీసీసీబీ తూర్పుగోదావరిదే. కూటమి అధికారంలోకి రావడంతో ఈ పదవి దక్కించుకోవాలని మూడు నెలలుగా అనేక మంది టీడీపీ నేతలు పావులు కదిపారు. ఉభయగోదావరి జిల్లాల నేతలు అధిష్ఠానం వద్ద పంచాయతీ పెట్టి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు..తూర్పుగోదావరి టీడీపీకి ఇచ్చేలా కొంత కాలం కిందట నిర్ణయించారు. దీంతో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు టీడీపీ ఆశావహులు తమ ప్రయత్నాలు ఆరంభించారు. ప్రధానంగా జడ్పీ చైర్మన్‌గా గతంలో పనిచేసిన జ్యోతుల నవీన్‌కు అవకాశం వస్తుందని ప్రచారం జరిగింది. కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ బాబి అయితే తనకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ రానందున డీసీసీబీ అయినా సాధించుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి వారి నుంచి లేఖలు సేకరించారు. కోనసీమ నుంచి మెట్ల రమణబాబు, మెట్ట నుంచి తోట నవీన్ తదితరులు ఆశలు పెంచుకున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు డీసీసీబీ నామినేటెడ్ చైర్మన్ పోస్టులు ప్రకటించినప్పుడు ఆ జాబితాలో రెండు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల చైర్మన్ల ప్రకటన వాయిదా పడింది. తీరా పశ్చిమ డీసీసీబీ జనసేనకు బదులు టీడీపీకి ఇవ్వాలనే ఒత్తిడి పెరగడంతో సమీకరణలు మార్చాల్సి వచ్చి ఉమ్మడి తూర్పు చైర్మన్ పేరు వాయిదా వేశారు. మూడు రోజులుగా ఈ రెండు జిల్లాలకు సంబంధించిన టీడీపీ నేతలతో పార్టీ పెద్దలు అమరావతిలో చర్చలు జరిపారు. పశ్చిమ డీసీసీబీ కుర్చీ టీడీపీ తీసుకుని ఉమ్మడి తూర్పు కుర్చీని జనసేనకు కేటాయించాలని తీర్మానించారు.అనేక తర్జనభర్జనల తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి డీసీ సీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు ఇచ్చేయాలని టీడీపీ నిర్ణయించింది. కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈసారికి డీసీసీబీ ఉమ్మడి జిల్లాలో టీడీపీకి ఇచ్చేలా అధిష్ఠానాన్ని ఒప్పించే ప్రయత్నం చేసినా ఫలించలేదు. తాజా నిర్ణయంపై టీడీపీలో కొందరు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధిష్ఠానం వద్ద ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఇదే ఏకరువు పెట్టినా పొత్తు ధర్మం పాటించాల్సిందేనని అధిష్ఠానం తెగేసి చెప్పింది. ఆశావహులు తమకు అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్యేల వద్ద నిట్టూర్చుతున్నారు.

డీసీఎంఎస్ చైర్మన్ ఎవరో..

డీసీసీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు ఇచ్చేసిన నేపథ్యంలో డీసీఎంఎస్ చైర్మన్ పదవిని టీడీపీ తీసుకోవాల్సి ఉంది. దీంతో ఈ పదవికి టీడీపీ నుంచి ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తిగా మారింది. వాస్తవానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో డీసీసీబీ చైర్మన్ జనసేన, డీసీఎంఎస్ చైర్మన్ టీడీపీ తీసుకోవాలనే నిర్ణయం జరగడంతో ఉమ్మడి తూర్పులో డీసీసీబీ చైర్మన్ టీడీపీ, డీసీఎంఎస్ చైర్మన్ జనసేన నుంచి ఎంపిక చేయాల్సి ఉంది. కానీ ఆఖర్లో అన్నీ మారడంతో ఇప్పుడు టీడీపీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌ను ఎంపిక చేయాల్సి ఉంది.దీంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు పార్టీ సీనియర్ నేతల పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తోంది.వీరిలో పెచ్చెట్టి చంద్రమౌళి,పెచ్చెట్టి విజయలక్ష్మి ఉన్నట్టు తెలిసింది.చంద్రమౌళి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగా,విజయలక్ష్మి కోనసీమ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఉన్నారు.డీసీసీబీ చైర్మన్,డీసీఎంఎస్ చైర్మన్ పేర్లను రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

ఆ కుర్చీ ఆయనకేనా..

డీసీసీబీ చైర్మన్‌గా పిఠాపురం ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పేరు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. పవన్‌కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తారని ఎన్నికల ముందు ప్రకటించినప్పటి నుంచి మర్రెడ్డి పార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తున్నారు. అంతకుముందు అనపర్తి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న ఈయన్ను పిఠాపురం తీసుకువచ్చారు.అప్పటి నుంచీ ఇప్పటి వరకు పిఠాపురం జనసేన పిఠాపురం ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో ఈయనకు పదవి ఇవ్వాలని నిర్ణయం జరిగినట్టు తెలిసింది. మరోపక్క మర్రెడ్డి తర్వాత పార్టీలో చేరిన తోట సుధీర్‌కు ఇప్పటికే పౌరసరఫరాల సంస్థ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తుమ్మలబాబుకు కుడా చైర్మన్ పదవి ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వేముల పాటి అజయ్‌కు టిడ్కో చైర్మన్, హరిప్రసాద్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా తరపున మర్రెడ్డి పేరు తర్వాత లిస్టులో ఉండడంతో ఇప్పుడు ఈయనకు డీసీసీబీ పదవి కట్ట బెట్టాలని పార్టీ యోచిస్తోంది.కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన బండారు శ్రీనివాస్ పేరు ప్రచారంలోకి వస్తున్నా మర్రెడ్డి వైపే మొగ్గుచూపుతున్నట్టు తెలిసింది.మర్రెడ్డిని డీసీసీబీ చైర్మన్‌గా పంపి ఎమ్మెల్సీ నాగబాబును పిఠాపురం ఇన్‌చా ర్జిగా నియమిస్తారనే చర్చ జనసేనలో జరుగుతోంది.

రహదారులు.. బాగు..బాగు!



బీటీ రోడ్డుగా చెందుర్తి-తాటిపర్తి రహదారి

పంచాయతీరాజ్ రహదారులకు మోక్షం

- ఉమ్మడి జిల్లాలో 29 రోడ్ల అభివృద్ధి
- రూ.73.15 కోట్లు విడుదల
- ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల
- టెండర్లు పిలవాలని ఆదేశం
- 9 నెలలే నిర్మాణ గడువు
- నాబార్డు-ఆర్ఐడీఎఫ్ రుణం
- ప్రభుత్వ వాటా నిధులు విడుదల

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

ప్రభుత్వం మారింది..రోడ్లకు మహర్దశ పట్టింది.. గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డెక్కితేనే నరక యాతన.. ప్రస్తుతం ఎక్కడికక్కడ రహదారులు వేస్తున్నారు.. దీంతో ప్రయాణం సాఫీగా సాగిపోతోంది. ఇదిలా ఉండగా పంచాయతీరాజ్ రహదారులకు మోక్షం లభించింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస నిర్వహణకు నోచుకోని రోడ్ల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాబార్డు-ఆర్ఐడీఎఫ్ రుణం, ప్రభుత్వ వాటాతో కలిపి ఉమ్మడి జిల్లాలో 29 రహదారులకు రూ.73.15 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులతో తక్షణం పనులు ప్రారంభించేందుకు వీలుగా టెండర్లు పిలవాలని ప్రభుత్వం ఆదేశించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్‌శాఖ అధీనంలో ఉన్న గ్రామీణ ప్రాంత రహదారులను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్ల అభివృద్ధితో పాటు గ్రావెల్, మెటల్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్లు వేసేందుకు ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించారు.

నాబార్డు దారిచూపుతోంది..

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి నాబార్డు ప్రతి ఏటా రుణం మంజూరు చేస్తుంది. దీనికి ప్రభుత్వం 33 శాతం వాటా నిధులను సమకూర్చాల్సి ఉంటుంది.రుణంతో పాటు ప్రభుత్వం నిధులు కలిపి రోడ్ల అభివృద్ధికి కేటాయిస్తుంది. ఈ పథకం ద్వారా పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం ముందుకు రావడంతో నాబార్డు రుణాన్ని మంజూరు చేసింది. ఆర్థిక సంవత్సరం మొదలైన నెల వ్యవధిలో ఈ నిధులతో చేపట్టే పనులకు ప్రభుత్వం అనుమతులిస్తూ జీవో జారీ చేసింది. తక్షణం టెండర్లు పిలిచి ఆరు నుంచి తొమ్మిది నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించింది.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి నాబార్డు-ఆర్ఐడీఎఫ్ కింద రుణం మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేయకపోవడం, విడుదల చేస్తామని నాబార్డు రుణాన్ని తీసుకుని ఇతర పథకాలకు మళ్లించడం చేసింది.దీంతో ఐదేళ్ల కాలంలో ఒక పనిని పూర్తి చేయలేకపోయారు.

కాకినాడ జిల్లాలో..

జిల్లాలో 14 పీఆర్‌రహదారులకు రూ.28.10 కోట్లు కేటాయించారు.జగ్గంపేట నియోజకవర్గం మామిడాడ-అప్పన్నపాలెం రహదారికి రూ.1.20 కోట్లు, కాకినాడరూరల్‌లో కేఎస్ఎఫ్ రోడ్డు-యండమూరు -సిరిపురం-అడ్డతూము రోడ్డుకు రూ.2 కోట్లు, వేళంగి-సిరిపురం -తాటిపల్లి జంక్షన్ రోడ్డుకు రూ.1.70 కోట్లు, పెద్దాపురం అసెంబ్లీ ఆర్‌బీ కొత్తూరు-చేట్లపాలెం రోడ్డుకు రూ.1.80 కోట్లు, పులిమేరు-విరవ రోడ్డుకు రూ.1.65 కోట్లు, పిఠాపురం అసెంబ్లీ చెందుర్తి-తాటిపర్తి రోడ్డుకు రూ.1.80 కోట్లు, ఏకే మల్లవరం-ఉప్పరగూడెం రోడ్డుకు రూ.4 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కందరాడ వరకు రూ.55 లక్షలు,పిఠాపురం-సామర్లకోట రోడ్డు-గోవిందరాజులపాలెం- మల్లాం రోడ్డుకు రూ.1.40 కోట్లు,వెల్దుర్తి-ధర్మవరం రోడ్డు నుంచి పి.దొంతమూరు-పి.రాయవరం వరకు రూ.2 కోట్లు,నాగులాపల్లి-సీతానగరం-చేబ్రోలు రోడ్డుకు రూ.1.20 కోట్లు,ప్రత్తిపాడు అసెంబ్లీ లింగంపర్తి-కొండతిమ్మాపురం రోడ్డు రూ.3 కోట్లు,రామచంద్రపురం అసెంబ్లీ కాకినాడ-కోటిపల్లి రోడ్డు నుంచి శలపాకకు రూ.2.80 కోట్లు, తుని అసెంబ్లీ కృష్ణాపురం నుంచి యల్లయ్యపేటరోడ్డుకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి.

తూర్పుగోదావరి జిల్లాలో..

తూర్పుగోదావరి జిల్లాలో 13 రహదారుల అభివృద్ధికి రూ.24.62 కోట్లు కేటాయించారు. అనపర్తి నియోజకవర్గం దుప్పలపూడి నుంచి కాపవరం రోడ్డుకు రూ.2 కోట్లు, మర్రిపూడి నుంచి ఆర్‌బీపట్నం రోడ్డుకు రూ.1.20 కోట్లు, గోపాలపురం నియోజకవర్గంలో కరిచర్లగూడెం నుంచి సంజీవపురం రోడ్డుకు రూ.1.50 కోట్లు, చోడవరం-గుండేపల్లి రోడ్డుకు రూ.1.80 కోట్లు, జగ్గంపేట నియోజకవర్గంలో గోకవరం-ఆర్.ఏ ర్రంపాలెం రోడ్డుకు రూ.1.50 కోట్లు, కొవ్వూరు నియోజకవర్గంలో పెనకనపెట్ట-కుమారదేవం రోడ్డుకు రూ.2.70 కోట్లు, నిడదవోలు నియోజకవర్గంలో సింగవరం-నందమూరు రోడ్డుకు రూ.1.47 కోట్లు, కానూరు-నడుపల్లికోట రోడ్డుకు రూ.1.50 కోట్లు, ఎన్‌హెచ్-16-కొత్తపల్లి అగ్రహారం-కాపవరం రోడ్డుకు రూ.1.70 కోట్లు, పైడిపర్రు-సత్యవాడ రోడ్డుకు రూ.2.70 కోట్లు, రాజమహేంద్రవరం రూరల్‌లో జేగురుపాడు బ్రిడ్జి-కడియపుసావరం-కడియం బ్రిడ్జి రోడ్డుకు రూ.2.60 కోట్లు, కాతేరు నుంచి బాతింగ్ ఘాట్ వరకు రూ.60 లక్షలు, రాజానగరం నియోజకవర్గం సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకు రోడ్డుకు రూ.3.25 కోట్లు కేటాయించారు.

కోనసీమ జిల్లాలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 12 రహదారులకు రూ.20.43 కోట్లు కేటాయించారు. అమలాపురం అసెంబ్లీ సిరిపల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు-ఉప్పలగుప్తం-పేరయ్యచెరువు రోడ్డుకు రూ.3 కోట్లు, కొత్తపేట అసెంబ్లీ అమలాపురం-రావులపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు మోడేకుర్రు వరకు రూ.1.45 కోట్లు, మడికి-చిలకలపాడుకు రూ.1.14 కోట్లు, మండపేట అసెంబ్లీ ఆర్‌సీపురం-నదురుబాద- పీవీ రోడ్డుకు రూ.3.30 కోట్లు, ముమ్మిడివరం అసెంబ్లీ ఐ.పోలవరం-కేశనకుర్రు రోడ్డుకు రూ.1.95 కోట్లు,ముమ్మిడివరం-కొత్తలంక రోడ్డు నుంచి పచ్చమట్లవారిపాలెం వరకు రూ.1.32 కోట్లు, పి.గన్నవరం అసెంబ్లీ నల్లచెరువు-పెండాల్యచెరువు రోడ్డుకు రూ.65 లక్షలు, అవిడి-మాచవరం టూ ఇసుకపూడి వరకు రూ.1.25 కోట్లు, అమలాపురం బొబ్బర్లంక,గన్నవరం ఆర్‌అండ్‌బీ రోడ్ల మధ్య వయా కొర్లపాటివారిపాలెం రోడ్డుకు 1.10 కోట్లు,రామచంద్రపురం అసెంబ్లీ ద్రాక్షారామ-ఆదివారపుపేట-వెల్ల రోడ్డుకు రూ.2.72 కోట్లు, రాజోలు అసెంబ్లీ గొల్లపాలెం బ్రిడ్జి నుంచి కాట్రేనిపాడు రోడ్డు వరకు రూ.1.27 కోట్లు, పొన్నమండ-కాట్రేనిపాడు రోడ్డుకు రూ.1.28 కోట్లు నిధులు కేటాయించారు.

5.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా

- బహిరంగ మార్కెట్‌లో ధాన్యం విక్రయించుకోవచ్చు: జేసీ



మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నిషాంతి

అమలాపురం, మే 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీసీజన్‌లో 5.80లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేశామని జేసీ టి.నిషాంతి అన్నారు. ప్రభుత్వం 24శాతం ధాన్యం కొనుగోలుకు మాత్రమే లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు పండించిన ధాన్యాన్ని బహిరంగమార్కెట్‌లో విక్రయించుకునే వెసులుబాటును కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టరేట్‌లో రైస్‌మిల్లర్లతో జేసీ సమావేశం గురువారం నిర్వహించారు. రైతు సంక్షేమమే పరమావధిగా ప్రస్తుత రబీసీజన్‌లో ధాన్యంకొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంతో బహిరంగమార్కెట్‌ను పూర్తిగా ప్రోత్సహించాలని ఆమె మిల్లర్లను కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ సరిపోవడం లేదని టార్గెట్లు పెంచాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులకు విన్నవించినట్టు తెలిపారు. అధికారులు, మిల్లర్ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం కొంతమేర టార్గెట్‌ను పెంచే అవకాశం ఉందన్నారు. డీఆర్‌వో బీఎల్ఎన్ రాజకుమారి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాలసరస్వతి, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ,చౌదరి, మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు అమరావతి పనులకు పునఃశంకుస్థాపన

- జిల్లా నుంచి 70 బస్సుల్లో 3500 మంది తరలింపు
- కలెక్టర్ మహేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, మే 1(ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃశంకుస్థాపనకు శుక్రవారం ప్రధాని మోదీ హాజరుకానున్న నేపథ్యంలో జిల్లానుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. పునఃశంకుస్థాపనకు జిల్లానుంచి 70 బస్సుల్లో 3500మందిని తరలిస్తున్నట్టు వెల్లడించారు. కలెక్టరేట్‌లో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించి అమరావతి పర్యటన ఏర్పాట్ల సన్నద్ధతపై సమీక్షించారు. ఒక్కో నియోజకవర్గానికి పది బస్సుల చొప్పున కేటాయించామన్నారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లాస్థాయి అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. సంబంధిత ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, వేతన కూలీలు, ఇతర రంగాలనుంచి జనాభాను సమీకరించాలన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరాలని ఆదేశించారు. ఆయా బస్సుల్లో తాగునీరు, బిస్కెట్ ప్యాకెట్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని డీఆర్వోను ఆదేశించారు. భోజన ఏర్పాట్ల బాధ్యతను ఈవోపీఆర్డీలు, ఉపతహశీల్దార్లు, ఆర్ఐలు, మున్సిపల్ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సులో ఏఎన్ఎం, పోలీస్‌కానిస్టేబుళ్లను విధుల కోసం నియమించాలన్నారు. జిల్లా రవాణాధికారి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసి ఆయా బస్సుల డ్రైవర్లు, క్లీనర్ల చరవాణి నెంబర్లు కంట్రోల్ రూము సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం 1.30గంటకు బస్సులు విధిగా అమరావతి చేరుకోవాలన్నారు. ఎవరికైనా సందేహాలు, సమస్యలు ఉంటే కంట్రోల్ రూమును సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో జేసీ టి.నిషాంతి, డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, డీఆర్డీఏ పీడీ జైచంద్రగాంధీ, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, డీపీవో డి.శాంతలక్ష్మి, డీసీహెచ్ఎస్ కార్తీకరెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇళ్లవద్దే పెన్షన్ల పంపిణీ: కలెక్టర్



అమలాపురంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురంటౌన్, మే1(ఆంధ్రజ్యోతి): లబ్ధిదారుల ఇళ్లవద్దే పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. నిరంతర పటిష్ట పర్యవేక్షణతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. గురువారం అమలాపురం 12వవార్డు గాంధీబజార్‌లో వృద్ధ మహిళలకు కలెక్టర్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఆవార్డులో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లనుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు, సెక్రటరీ మోహన్‌కృష్ణ, అడ్మిన్ నూరిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి పాల్గొన్నారు.

60రోజుల ఆందోళనకు తెర

- ఓడలరేవు అభివృద్ధిపై ఓఎన్జీసీ ఈడీ, ఎమ్మెల్యే సమక్షంలో చర్చలు సఫలం



చర్చల్లో పాల్గొన్న ఓఎన్జీసీ ఈడీ, ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, మే 1(ఆంధ్రజ్యోతి): ఓడలరేవు గ్రామ అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు తదితర డిమాండ్లపై కాకినాడలో ఓఎన్జీసీ ఈడీ రత్నేష్‌కుమార్, గుప్తా, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, గ్రామస్తుల సమక్షంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఈ చర్చల్లో టీడీపీ నాయకులు కొల్లు విష్ణుమూర్తి, కొప్పాడి వెంకటరామకృష్ణారావు, నాతి లెనిన్‌బాబు, కలిగితి ఏసుబాబు, గుండుమేను శ్రీనివాస్, పెచ్చెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. ఓడలరేవు గ్రామానికి ఏటా రూ.5కోట్లు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. గ్రామానికి ప్రతిఏటా రూ.కోటి నిధులు, అల్లవరం మండలాభివృద్ధికి రూ.కోటి నిధులు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, రూ.2.5కోట్ల నిధులతో నదీ కోత రివిట్‌మెంట్ రక్షణ, రూ.4 కోట్ల నిధులతో ఓడలరేవు డ్రెయిన్‌ల పునరుద్ధరణకు చర్చల్లో ఓఎన్జీసీ అధికారులు అంగీకారం తెలిపారు. సముద్రకోత నివారణకు రక్షణ చర్యలు ఓఎన్జీసీ తీసుకుంటుందని ఈడీ రత్నేష్‌కుమార్ తెలిపారు. దీంతో ఓడలరేవు గ్రామ అభివృద్ధి కోరుతూ టెర్మినల్ వద్ద గ్రామస్తులు చేసిన 60రోజుల దీక్షలకు తెరపడింది.

ఈ-బస్సులు వస్తున్నాయ్

- కాకినాడ, రాజమహేంద్రవరం డిపోలకు వంద బస్సులు మంజూరు
- రెండో విడతలో అమలాపురానికి..

6

కులగణనతో సామాజిక న్యాయం

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు



తుని రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి): కులగణనతో సామాజిక న్యాయం సాధ్యమని కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు టీడీపీ బీసీ సీనియర్ నేత, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. కులగణనతో వెనుకబడిన వర్గాలు రాజ్యాంగంలో నిర్దేశించిన సామాజిక న్యాయానికి దగ్గరవుతాయనే నమ్మకం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జనాభా గణనకు అనుబంధంగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా ఏళ్లుగా జనాభా గణన, కులగణన జరగలేదని ఇప్పుడు కేంద్రప్రభుత్వం గణ న చేపట్టేందుకు ముందుకు రావడం అభి నందనీయమన్నారు. కులగణన సుదీర్ఘకాలంగా జరగకపోవడంవల్ల వెనుకబడిన వర్గాలు చాలా అవకాశాలు కోల్పోయాయ ని కేంద్ర క్యాబినేట్ నిర్ణయంతో ఆయా వ ర్గాల్లో నూతనోత్తేజం కలుగుతోందని యనమల అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన గడువును నిర్ణయించి జనాభా గణన, కుల గణన పూర్తిచేయాలని యనమల కోరారు.

రాజీవ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావం

కాకినాడసిటీ, మే 1(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా కొత్తగా రాజీవ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భవించింది. కాకినాడజిల్లా పరిషత్ అతిథి గృహంలో గురువారం కార్మిక నాయకుడు, ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపకుడు కోలా ప్రసాదవర్మ ఆర్ఎన్‌టీయూసీ జెండా లోగోను ఆవిష్కరించారు. రాష్ట్ర, జిల్లా, నగర, రూరల్ కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వల్లూరి రామ్మోహన్, ఉపాధ్యక్షులుగా లంకే పకీర్‌రాజు, ఉమ్మడి సురేంద్రనాథ్, కార్యదర్శులుగా కదిరి జగన్నాథం, కుక్కల పోతురాజు యాదవ్, కోశాధికారిగా నరుకుర్తి రాజు, విశాఖ జిల్లా అధ్యక్షుడిగా కె.కన్నబాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా తురాల శ్రీనివాస్, అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా మోర్తా శోభన్‌బాబు, కాకినాడ సిటీ, రూరల్ అధ్యక్షుడిగా తుమ్మలపల్లి చిన్నలను నియమించారు.

ఈ బస్సులు వస్తున్నాయ్!

● కాకినాడ, రాజమహేంద్రవరం డిపోలకు వంద బస్సులు మంజూరు

● రెండో విడతలో అమలాపురం, తుని డిపోలకు కేటాయింపు

● డిపోల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పరిశీలించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు



(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

త్వరలో జిల్లా రోడ్లపై విద్యుత్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. కాలుష్యానికి తావులేకుం డా, కుదుపులకు అవకాశమివ్వని.. అధునాతన బస్సులు రయ్.. రయ్‌మని తిరగనున్నాయి. విద్యుత్ బస్సులతో కాలుష్యం తగ్గడమే కాదు.. చార్జీల బాదుడూ తప్పనుంది. రానున్న కొన్నినెలల్లోనే డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను దశలవారీగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

త్వరలో టెండర్లు ఖరారు

పీఎం ఈ-బస్ సేవా పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఏపీలో 1050 బస్సులను ప్రవేశపెట్టనుంది. కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్(సీఈఎస్ఎల్)తో కలిసి ఈ బస్సులను ప్రవేశపెట్టేందుకు ఇప్పటికే టెండర్లు కూడా పిలిచింది. బిడ్లు దాఖలై.. త్వరలో టెండర్లు ఖరారు కానున్నాయి. బస్సు కంపెనీలను ఎంపిక చేసి వాటికి కిలోమీటరుకు ఎంత ధర చొప్పున చెల్లించాలో నిర్ణయిస్తారు. కేంద్రం ఒక్కో బస్సుకు రూ.35లక్షల మేర ఆయా కంపెనీలకు నేరుగా రాయితీ ఇవ్వనుంది. అద్దె ప్రాతిపదికన ఈ బస్సులను ఆర్టీసీ నడపనుంది.

పర్యావరణ పరిరక్షణకు విద్యుత్ బస్సులు

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో 11 నగరాలకు 750 ఎలక్ట్రికల్ బస్సులను మంజూరు చేసింది. తిరుమలకు తిప్పేందుకు అదనంగా 350 బస్సులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రికి లేఖ రాయగా.. కేంద్రం అంగీకారం తెలిపింది. దీంతో కేంద్రం అందజేసిన బస్సుల సంఖ్య 1050కు చేరింది. ఇందులో విశాఖ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు డిపోలకు వంద చొప్పున బస్సులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, కడప, అనంతపురం, తిరుపతి, మంగళగిరి డిపోలకు 50 బస్సులు చొప్పున అందించనున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం డిపోలకు ఈ బస్సులు రానున్నాయి. వీటి పనితీరు ఆధారంగా రెండో విడతలో అమలాపురం, తుని డిపోలకు ఈ బస్సులను అందజేయనున్నారు.

చౌకగా.. సౌకర్యవంతంగా..

ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న బస్సులతో పోలిస్తే విద్యుత్ బస్సుల్లో ప్రయాణం చాలా చౌకని అంటున్నారు. అంతేకాదు శబ్ద కాలుష్యం లేకుండా ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది. సాధారణ బస్సులు కిలోమీటరుకు సగటున రూ.7.65 పైసల వ్యయమవుతుండగా.. ఎలక్ట్రికల్ బస్సులో రూ.1లోపే ఉంటుంది. విద్యుత్ బస్సులు ఒకసారి ఛార్జింగ్‌తో 150 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తాయి. రాను, పోను వంద కిలోమీటర్లు దూరంలో ఉండేలా నగరాలు, రూరల్ ప్రాంతాలకు బస్సులను తిప్పనున్నారు. ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల కింద అనేక ప్రాంతాలకు నడపనున్నారు.

కాకినాడ బస్సు డిపో పరిశీలన

విద్యుత్ బస్సుల చార్జింగ్‌కు అవసరమైన ఏర్పాట్లను డిపోల్లోనే చేస్తున్నారు. కాకినాడ డిపోలో ఆ పనులు జరుగుతున్నాయి. ఇటీవల కొందరు ఉన్నతాధికారులు విజయవాడ నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన విషయాలను పరిశీలించారు. బస్సులను ఎక్కడ నిలుపుదల చేయాలి? వాటికి అవసరమైన చార్జింగ్ పాయింట్లకు అవసరమైన విద్యుత్‌లైన్ వంటి విషయాలపై కాకినాడ డిపో అధికారులతో చర్చించారు. విద్యుత్ బస్సుల రాకతో ఆర్టీసీపై భారం తగ్గనుందని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. డిజిల్ ధరలు పెరిగినప్పుడు ప్రయాణికులు పడే భారం ఈ విద్యుత్ బస్సుల రాకతో తప్పనుందని చెబుతున్నారు.

జ్ఞాన్‌పోస్టును వినియోగించుకోవాలి

● రూ.100తో 5కిలోల వరకూ బట్వాడా

● పోస్టల్ సూపరింటెండెంట్ శేషారావు

రాజమహేంద్రవరం, మే 1(ఆంధ్రజ్యోతి): ఈనెల 1 నుంచి భారత తపాలాశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన 'జ్ఞాన్ పోస్ట్'ని వినియోగించుకోవాలని రాజమండ్రి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ కె.శేషారావు కోరారు. ఈసేవ ద్వారా పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ని పార్సిల్, బుక్ పోస్టుకంటే తక్కువ ఖర్చుతో పోస్టు చేయవచ్చన్నారు. గరిష్ఠంగా 5కిలోల వరకూ పంపించవచ్చని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విద్యాబోర్డులు, ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థుల కరెస్పాండెన్స్, రెగ్యులర్ కోర్సులు, సిలబస్‌లో సూచించిన పుస్తకాలై ఉండాలన్నారు. పాఠ్య పుస్తకాలు, సామాజిక, సాంస్కృతిక, చట్టాలకు లోబడిన మతపరమైన సాహిత్యం వంటివి కూడా జ్ఞాన్‌పోస్ట్ ద్వారా పంపించవచ్చన్నారు. 300 గ్రాముల బరువు వరకూ కేవలం రూ.20,500గ్రా-రూ.25, కిలో-రూ.35, 2కిలోలు రూ.50, 3కిలోలు రూ.65, 4కిలోలు రూ.80, 5కిలోల వరకూ రూ.100తో జ్ఞాన్ పోస్టులో పంపించవచ్చని పేర్కొన్నారు. స్పీడు పోస్టు మాదిరిగా ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టం ద్వారా లైవ్‌స్టేటస్‌ని తెలుసుకునే సదుపాయం కూడా కల్పించారని ఆయన చెప్పారు. నియమ నిబంధనల కోసం పోస్టాఫీసులో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు

● 26 జట్లు, 208 మంది క్రీడాకారుల రాక



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం జంక్షన్, మే 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో 12వ రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సహకారంతో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి ఈనెల 4వ తేదీ వరకు సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు జరుగుతుయి. 13 ఉమ్మడి జిల్లాల నుంచి 26 పురుషులు, మహిళల జట్ల సభ్యులు 208 మంది వస్తున్నారని నిర్వాహకుడు వెంకటరెడ్డి తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన వసతి, సదుపాయాలను సమకూరుస్తున్నామన్నారు. కోర్టు, వేదిక, మ్యాచ్ రిఫరీలను సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, కోచ్ సాయిప్రసాద్, సోదె ముసలయ్య, శిరంగు శ్రీనివాసరావు, పాండ్రంకి రాజు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

మురమళ్లకు బ్రహ్మోత్సవ శోభ

● ఘనంగా వీరేశ్వరస్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవారు



స్వామి, అమ్మవారు ఊరేగింపులో ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, మే 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్లలో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అర్చకుడు, శైవాగమ పండితుడు యనమండ్ర సత్యసీతారామశర్మ ఆధ్వర్యంలో పూజలకు అంకురార్పణ జరిగింది. గణపతి పూజ అనంతరం స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను వధూవరులుగా చేశారు. సాయంత్రం భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి భద్రపీఠంపై ఆశీనులై గ్రామ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం ఎదురు సన్నాహం జరిపి వధూవరులను ద్వాదశ ప్రదక్షిణలు చేయించారు. రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉత్సవ విగ్రహాల దాత జంపన రామకృష్ణంరాజు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. ఆలయ సహాయ కమిషనరు మాచిరాజులక్ష్మీనారాయణ, పర్యవేక్షకుడు కటారి శ్రీనివాసరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర

● రాజమహేంద్రవరం చేరుకున్న పశ్చిమబెంగాల్ యువకుడు ప్రశాంజిత్ దాస్



రాజమహేంద్రవరంలో సైకిల్ యాత్రికుడు ప్రశాంజిత్ దాస్

రాజమహేంద్రవరం సిటీ, మే 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ, రక్తదానం, ఆరోగ్యం తదితర నినాదాలతో పశ్చిమబెంగాల్‌కు చెందిన యువకుడు సైకిల్ యాత్ర చేపట్టాడు. ఈ క్రమంలో గురువారం రాజమహేంద్రవరం చేరుకున్నాడు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్ సమీపంలో సైకిల్ యాత్ర చేస్తూ కనిపించాడు. ఈసందర్భంగా సైకిల్ యాత్రికుడు ప్రశాంజిత్ దాస్ మాట్లాడారు. తనది పశ్చిమబెంగాల్ రాష్ట్రం మూసిరాబాద్ అని చెప్పారు. జనవరి 2025న పశ్చిమబెంగాల్‌లో తన సైకిల్‌యాత్ర ప్రారంభించానన్నారు. బీటెక్ పూర్తిచేసిన తాను పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రజలను, విద్యార్థులను చైతన్యవంతం చేయడానికి ఈ యాత్ర ప్రారంభించానని చెప్పారు. రోజుకు 60 కిలోమీటర్లు సైకిల్‌తొక్కుతూ పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిస్సా మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 5,200 కిలోమీటర్ల ప్రయాణం చేశానన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ, రక్తదానం చేయండి తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రపంచంలో 195దేశాలను చుట్టిరావాలని లక్ష్యంతో ఉన్నానని చెప్పారు. మొత్తం 3లక్షల కిలోమీటర్ల సైకిల్‌యాత్ర టార్గెట్‌గా పెట్టుకుని ముందుకు సాగుతున్నాని చెప్పారు. ఎక్కడికక్కడ రాత్రి బస చేయడానికి స్వచ్ఛంద సంస్థలు, ఇన్‌స్టా పాలోవర్ల సహకారంతో సైకిల్ యాత్ర కొనసాగిస్తున్నానన్నారు. బ్యూటిఫుల్ ఆంధ్రప్రదేశ్ బాగుందని కితాబు ఇచ్చాడు సైకిల్ యాత్రికుడు ప్రశాంజిత్ దాస్.

కులాలు, మతాలపేరుతో విభజించి మోదీ పాలన

● ప్రధానికి ఎన్నికలపై ఉన్న ప్రేమ దేశభద్రతపై లేదు

● సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శలు

● ఎర్రజెండాకు కాలం చెల్లలేదు, ఇంకా ఎరుపెక్కుతూనే ఉందని వ్యాఖ్యలు



సభలో మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి నారాయణ

రాజమహేంద్రవరం అర్బన్, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీకి రాష్ట్రాల ఎన్నికలపై ఉన్న ప్రేమ దేశభద్రతపై లేదని, కేంద్ర ప్రభుత్వం కగార్ పేరుతో మావోయిస్టులను ఏరివేయాలనుకోవడం దారుణమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. కులాలు మతాల పేరుతో దేశాన్ని విభజించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. గురువారం సీపీఐ జట్ల లేబర్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన మేడే వేడుకల్లో నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంవద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మీడియాతోను, అనంతరం ఆవరోడ్డులో జరిగిన బహిరంగ సభలోనూ నారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ 2వ తేదీన అమరావతి వస్తున్న సందర్భంగా ప్రధాని సభలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మీసం మెలేసి అమరావతి పునర్నిర్మాణం జరిగేలా మాట్లాడాలన్నారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తాము నమ్ముతున్నామని, సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ప్రత్యేక హోదా కోసం ప్రధానిని ప్రశ్నించాలన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ అమరావతిని పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ మోదీ పక్షంగానే మారిపోయాయన్నారు. కార్మిక చట్టాల రద్దుతో కార్మికుల అన్ని హక్కులు కాలరాస్తున్నారని, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైతే బానిస బతుకులు సాగిస్తున్నారన్నారు. సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహాసభలు చండీఘడ్‌లో జరుగుతాయని, ఇండియా కూటమిని బలోపేతం చేసే దిశగా ఈ సభల్లో చర్చిస్తామన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళపై బీజేపీ వాళ్లు కోడిగుడ్లుతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎర్రజెండాకు కాలం చెల్లలేదని, ఇంకా ఎరుపెక్కుతూనే ఉందని, దోపిడీ ఉన్నంతవరకూ ఎర్రజెండా బతికే ఉంటుందని పేర్కొన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువైన భూములను అంబానీ, అదానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతి కార్మికుడు పోరాడాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం, ఉద్యోగ భద్రత కోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలన్నారు. జట్లులేబర్ యూనియన్ అధ్యక్షుడు కూండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి బీవీవీ కొండలరావు, నగర కార్యదర్శి వి.కొండలరావు, సప్ప రమణ, సునీల్, కె.శ్రీనివాస్, పి.త్రిమూర్తులు పాల్గొన్నారు. ముందుగా ప్రదర్శన నిర్వహించారు. పలుచోట్ల పతాకాలను ఆవిష్కరించారు.

తీరంలో మత్స్యకారుల బోటు ర్యాలీ



సముద్రంలో బోటు ర్యాలీ నిర్వహిస్తున్న మత్స్యకారులు

తొండంగి, మే 1(ఆంధ్రజ్యోతి): వేట నిషేధ భృతిని రూ.20వేలు ఇచ్చి మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మండల మత్స్యకారులు సముద్రంలో బోట్లతో ర్యాలీ నిర్వహించారు. గురువారం పెరుమాళ్ళపురం వద్ద బోట్లలో తెలుగుదేశం జెండాలు చేతపట్టి థ్యాంక్యూ సీఎం సార్ అంటూ బోట్లతో ర్యాలీ నిర్వహించారు. మండల మత్స్యకారులకు ఎమ్మెల్యే యనమల దివ్య, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు కృషితో రూ.5కోట్ల52లక్షల పరిహారం అందిందని గతంలో ఎప్పుడూ ఇంత మొత్తం విడుదల కాలేదని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, మత్స్యకార నేతలు కోడ వెంకటరమణ, చొక్కా అప్పారావు, మహంకాళి, చొక్కా కాశీశ్వరరావు, గంటా లక్ష్మణ్, రాంబాబు, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

8 మందికి డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి

కలెక్టరేట్ (కాకినాడ), మే 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 8మంది సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి లభించింది. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా నోడల్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ గురువారం ఉత్తర్వులు వెలువరించారు. పదోన్నతి పొందిన వారిలో పీబీఎస్‌వీ ప్రసాద్‌రావు, ఎస్.కె పద్మవేణి, జి.ఫణీంద్ర రఘుపతిరావు, ఆర్‌టీటీ విజే సీతారామయ్య, జే.ధర్మేంద్ర, ఎం. సత్యవెంకటేష్, ఎం.దొరబాబు, బి.రేవతిలు ఉన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన వీరిని నియమించారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి జట్టు కార్మికుడి మృతి



కొప్పిశెట్టి శ్రీనివాసరావు

ముమ్మిడివరం, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున ముమ్మిడివరంలో ఓ జట్టు కార్మికుడు ప్రమాదవశాత్తూ ట్రాక్టరు పైనుంచి జారి కిందపడి మృతి చెందాడు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ నక్కావారిపేట కాల్వగట్టు వద్ద జరిగింది. నగర పంచాయతీ పరిధిలోని చింతలమెరకకు చెందిన కొప్పిశెట్టి శ్రీనివాసరావు (49) జట్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం ముమ్మిడివరం నుంచి ట్రాక్టరుపై సిమెంటు, ఐరన్ తరలిస్తుండగా నక్కావారిపేట కాల్వగట్టు సమీపంలో ట్రాక్టరు పైనుంచి జారి తీవ్రంగా గాయపడ్డాడు. ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందాడు. శ్రీనివాసరావుకు భార్య పరమేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ టి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీనివాసరావు మృతితో ఆ కుటుంబం ఆధారాన్ని కోల్పోయింది.

వారు ప్రమాదకర ఆర్థిక ఉగ్రవాదులు

● మాజీ సీఎం జగన్, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిపై అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

కార్పొరేషన్ (కాకినాడ), మే 1 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్, అనపర్తి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ప్రమాదకర ఆర్థిక ఉగ్రవాదులని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి విమర్శించారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి కూటమి ప్రభుత్వంపైన, తనపై చేస్తున్న ఆరోపణలపై స్పందించి గురువారం కాకినాడలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. తనపై చేస్తున్న ఆరోపణలకు మాజీ ఎమ్మె ల్యే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెదపూడి మండలం దోమాడ గ్రామంలో ఆర్ అండ్‌బీ రోడ్డు పక్కన ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి వైసీపీ నేతల నుంచి ముప్పు ఉందన్నారు. గతంలో వైసీపీ హయాంలో అనపర్తి నియోజకవర్గంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని అవన్నీ అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి హయాంలోనేనని చెప్పుకొచ్చారు. 2021లో దోమాడలో నాలుగున్నర ఎకరాల ను గోవిందరాజులు, రాహుల్‌రెడ్డి లే అవుట్ చేశారన్నారు. దీనికి అనుమతులు ఇచ్చి 45సెంట్లు సామాజిక స్థలంగాను, నాలుగు లక్షల ఫీజు రుడాకు చెల్లించారన్నారు. నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి అప్పటి ఎమ్మెల్యే పట్టాలిచ్చారని చెప్పారు. గత నాలుగు నెలలుగా తనకేమీ తెలియకుండా ఆ బాధితులతో రహస్య సమావేశాలు నిర్వహించి వారిని ఆయన స్వార్థానికి వినియోగించుకున్నారన్నారు. లేఅవుట్ యజమానులకు, సూర్యనారాయణరెడ్డికి మధ్య సంబంధాలు బెడిసి కొట్టడంతో ఆ ఇళ్లను కూల్చేందుకు ఆయనే కారణమయ్యారన్నారు. ఆ లేఅవుట్లలో ఎవరూ స్థలం కొనవద్దని ప్రచారంచేసిన సంగతిని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సూర్యనారాయణరెడ్డి హయాంలో ఎన్నో అక్రమాలు జరిగాయని, కర్రి అరుణకుమారి, కోటిపల్లి కామాక్షి, పంపన ఆనందరావు ఆత్మహత్యలకు దమ్ము శివయ్య ఆత్మహత్యాయత్నానికి ఆయన అనుచరులే కారణమన్నారు. వైసీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ దోమాడ ఘటనపై తన గురించి అనవసర వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఆయన రాజానగరంలో రూ.5కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, కలెక్టర్‌ను కలిసి విచారణ చేయాలని ఫిర్యాదు చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ కాకినాడజిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, మీడియా ప్రతినిధి నాని, నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, దత్తుడు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిందితుడి ఇంటిపై దాడి

● ఎస్.అచ్చుతాపురంలో ఉద్రిక్తత



విలపిస్తున్న మృతుడి తల్లిదండ్రులు



కుక్కల నాని (ఫైల్)

సర్పవరం జంక్షన్, మే 1 (ఆంధ్రజ్యోతి): యువకుడి హత్యకు కారణమైన నిందితుడి ఇంటిపై మృతుడి కుటుంబీకులు దాడికి పాల్పడి ధ్వంసం చేసిన సంఘటన గురువారం సాయంత్రం ఎస్.అచ్చుతాపురంలో చోటుచేసుకుంది. కాకినాడ కార్పొరేషన్ 48వ డివిజన్ ఎస్.అచ్చుతాపురం అంబేడ్కర్ వీధిలో నివాసముంటున్న కుక్కల నాని, అదే ప్రాంతానికి చెందిన పెంటి కృష్ణప్రసాద్ (జాజి) కుటుంబాల మధ్య ఇంటి సరిహద్దు విషయంలో విభేదాలు ఉన్నాయి. గతనెల 25వ తేదీ సాయంత్రం 4గంటల సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న కుక్కల నానిపై కృష్ణప్రసాద్ (జాజి) చాకుతో దేహంపై పలుమార్లు విచక్షణారహితంగా పొడిచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో కిందపడి ఉన్న నానిని గమనించిన కుటుంబీకులు అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీసులు కుటుంబీకులకు అప్పగించడంతో బంధువులు స్వస్థలానికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని చూసిన కుటుంబీకులు తీవ్ర ఆగ్రహానికిగురై నిందితుడి ఇంటిపై రాళ్లు రువ్వి ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న కాకినాడరూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను వారించారు. అయినా వారు వినకుండా మృతదేహంతో ఆందోళన చేపట్టారు. మృతుడు కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంత్యక్రియలు జరగనివ్వమన్నారు. పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించారు. నిందితుడు కృష్ణప్రసాద్‌ని గతనెల 26న అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ చైతన్యకృష్ణ తెలిపారు.

ఆరోగ్యానికి బ్లాక్ రైస్ మంచిది

● ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నరసింహారావు

దివాన్‌చెరువు, మే 1(ఆంధ్రజ్యోతి): బ్లాక్‌రైస్‌లో ఐరన్, జింక్ వంటి పోషకాలు ఉంటాయని, ఆరోగ్యా నికి మంచిదని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. పశ్చిమగోదావరిజిల్లా మార్టేరులో గురువారం గోదావరి మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం జరిగిందన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాల్లో 2025-26లో అమలు పరచబోయే విస్తరణ కార్యాచరణను రెండురోజులపాటు శాస్త్రవేత్తలు, రైతులు ఇందులో చర్చిస్తారన్నారు. బ్లాక్‌రైస్ (బీపీటీ 2841) బియ్యంను రంగంపేట అభ్యుదయ రైతు పోతుల పద్మారావు కలెక్టర్ నాగరాణి, ఇతర అతిథులకు అందజేశారన్నారు. తాను, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ ఇచ్చిన ఈవిత్తనంను ఆయన వృద్ధి చేశారని తెలిపారు. వచ్చే సార్వాకు 500 కిలోల విత్తనం లభ్యత తన వద్ద ఉందని రైతు పద్మారావు తెలిపారని నరసింహారావు చెప్పారు.

ముగ్గురు దొంగల అరెస్టు

● రూ.12.50లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

మామిడికుదురు, మే 1(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాలోని చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ.12.5లక్షల విలువచేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు. గురువారం నగరం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సీఐతోపాటు నగరం ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ చోరీలకు సంబంధించిన వివరాలు తెలిపారు. పెదపళ్లకు చెందిన కుడుపూడి నాగరాజు, ఆలమూరు మండలం కండ్రిగపేటకు చెందిన వాసంశెట్టి వీరబాబు, గువ్వల చంద్రశేఖర్, మరో నిందితుడు గుత్తుల సుభాష్ ముఠాగా ఏర్పడి పలు దొంగతనాలకు పాల్పడ్డారని, వీరిలో ముగ్గురిని అరెస్టుచేయగా గుత్తుల సుభాష్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. వీరిపై నగరం, తాడేపల్లిగూడెం, తడికలపూడి, ద్వారకాతిరుమల, దేవరపల్లి, పెరవలి, దెందులూరు, జంగారెడ్డిగూడెం పోలీసుస్టేషన్లలో పలు దొంగతనాల కేసులు నమోదయ్యాయని, వీరు చైన్ స్నాచింగ్‌లతో పాటు మోటారు సైకిళ్ల దొంగతనాలు చేస్తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో బంగారం అమ్మేందుకు వెళుతుండగా వీరిపై అనుమానం వచ్చిన నగరం ఎస్ఐ చైతన్యకుమార్ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వీరి నేరాలు బయటపడ్డాయని సీఐ తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐలు భీమరాజు, గజేంద్ర, ఎస్ఐలు చైతన్యకుమార్, పరదేశీలు, కానిస్టేబుళ్లు కృష్ణసాయి, శ్రీను, దుర్గాప్రసాద్, అర్జునరావు, సుభాకర్‌లను అంబేడ్కర్ కోనసీమజిల్లా ఎస్పీ కృష్ణారావు అభినందించారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ భీమరాజు

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అంబాజీపేట, మే 1(ఆంధ్రజ్యోతి): ముక్కామల సబ్‌స్టేషన్ పరిధిలోని ముక్కామల ఫీడర్ పరిధిలో ఉన్న గ్రామాలకు శుక్రవారం ఉదయం8 నుంచి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ కె.రాంబాబు తెలిపారు. వక్కలంక, ముక్కామల, పనుపల్లి, తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

ఎమ్మెల్యే ఉమా పూజలు

అంతర్వేది, మే 1(ఆంధ్రజ్యోతి):శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి గురువారం విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు విచ్చేశారు. ఆయనకు అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. ప్రదక్షిణ అనంతరం స్వామివారి అంతరాలయంలో దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


విలస గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అయినవిల్లి, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గురువారం విలస గ్రామంలో పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంత నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు, టీడీపీ పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి నామన రాంబాబు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపురాజు సత్యనారాయణరాజు, డీసీ కాకర శ్రీనివాస్, మట్టపర్తి వెంకటరమణ, అక్కిశెట్టి దుర్గారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు అడ్డుకున్న గ్రామస్తులు


గెద్దాడలో బైపాస్ పనులను నిర్వహించడానికి ఏర్పాటుచేసిన పోలీసు బందోబస్తు

మామిడికుదురు, మే 1 (ఆంధ్రజ్యోతి): గెద్దాడ గ్రామంలో పోలీసు బందోబస్తుతో నిర్వహిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానికులు గురువారం అడ్డుకున్నారు. గ్రామంలో ఎంతో కాలం నుంచి స్థానికుల అభ్యంతరాలతో నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను భారీ బందోబస్తు నడుమ గురువారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన వెంటనే స్థానికులు తమ గ్రామానికి ఉన్న శ్మశానవాటిక సమస్యను పరిష్కరించి రోడ్డు ఏర్పాటు చేయాలని పనులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అడ్డుకున్న గ్రామస్తులు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విడిచిపెట్టారు. ఒక దశలో పోలీసులకు స్థానికులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీనిపై పోలీసులు రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే ఆలస్యమయ్యాయని, సమస్య ఏదైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఎస్ఐ చైతన్యకుమార్ సూచించారు. గ్రామస్తులు గ్రామానికి శ్మశానవాటిక స్థలాన్ని కేటాయించి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసుకోవాలని కొంతకాలంగా పనులను అడ్డుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసుల బందోబస్తుమధ్యగురువారం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

మహిళల రక్షణకు జిల్లా కేంద్రంలో వన్‌స్టాప్ సెంటర్


కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న జేసీ నిషాంతి

అమలాపురం టౌన్, మే 1(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం వన్‌స్టాప్ సెంటర్లను ఏర్పాటుచేసిందని జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. మహిళలపై జరిగే వేధింపులు, వివక్ష నుంచి రక్షణ కల్పించేందుకు వన్‌స్టాప్ సెంటర్ అన్నివిధాలుగా ఉపయోగపడుతుందన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వన్‌స్టాప్ సెంటర్ నిర్వహణ కోసం కాంట్రాక్టు ప్రాతిపదికన 13పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో జేసీ ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వన్‌స్టాప్ సెంటర్ నిర్వహిస్తామన్నారు. ఈపథకంలో భాగంగా జిల్లా కేంద్రాల్లో సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా గృహ హింస, పనిచేసే ప్రాంతాల్లో మహిళలు వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఇక్కడ స్వీకరిస్తారన్నారు. కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. కమిటీ సభ్యులు ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర, జిల్లా సాంఘికసంక్షేమ సాధికారిత అధికారిణి పి.జ్యోతిలక్ష్మీదేవి, సీడీపీవోలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



అమలాపురం రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి): బండారులంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి గురువారం నిర్వహించారు. 1999-2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు తిరిగి అదే చదువులమ్మ చెట్టు నీడలో కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. తొలుత అప్పట్లో విద్యా బుద్ధులు నేర్పించిన గురువులు అయ్యగారి శ్రీరామచంద్రమూర్తి (హెచ్ఎం), డి.శ్రీరామమూర్తి, ఎం.హరిప్రసాద్, కోకా ప్రసాద్, భమిడిపాటి చింతామణి, నీహెచ్ పుణ్యలక్ష్మి, డాక్టర్ ఎంఏకే భీమారావు, వి.నాగేశ్వరరావు, ఆర్.రత్నకుమార్, ఎం.సత్యనారాయణలతో పాటు అప్పటి అటెండర్లు ఎస్.వెంకటరమణ, నరసింహమూర్తిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు జాన నరేష్, దైవపు లీలాకృష్ణ, మాపూరి రాజేష్, బళ్ల పద్మ, వాసా రమాదేవి, కొండా వరలక్ష్మి పర్యవేక్షించారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- జిల్లాలో ఘనంగా మేడే వేడుకలు
- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



మలికిపురం: మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు, ముమ్మిడివరం: టీడీపీ కార్యాలయం వద్ద మేడే వేడుకలు

అమలాపురం టౌన్/రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గురువారం మేడేను పురస్కరించుకుని సీపీఐ, ఏఐటీయూసీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొప్పుల సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా పలుచోట్ల మేడు పతాకాలను కార్మిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆనందరావు ఆవిష్కరించారు. ఆటో కార్మికులకు కార్యాలయం కోసం స్థలం మంజూరు చేయడంతోపాటు రూ.10లక్షలు భవన నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తిరాజు ఆధ్వర్యంలో ఆంధ్రా ఆటోవాలా జిల్లా ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు బొలిశెట్టి గౌరీశంకర్‌తో కలిసి పలుచోట్ల మేడే పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పసుపులేటి సుబ్బారావు, పితాని వెంకటరమణ, ఎన్.శ్రీనివాస్, మోకా శ్రీనివాసరావు, వి.శ్రీనివాస్, కురచ నాగేశ్వరరావు, బొక్కా నాని తదితరులు పాల్గొన్నారు. పేరూరు వైజంక్షన్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో పలు తీర్మానాలు ఆమోదించారు. కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని తీర్మానించారు. వాసంశెట్టి శ్రీనివాసరావు, బొమ్మి ఫణీంద్ర పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంతో పాటు వన్నెచింతలపూడి, తాండవపల్లి, బండారులంక తదితర గ్రామాల్లో అరుణ పతాకాలను జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. నాయకులు బీమాల శ్రీను, పి.శివ, పి.అమూల్య, దైవకృప, పార్వతీ, వరలక్ష్మి, రాజు, నాగలక్ష్మి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కేకేసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు వెంకన్నాయుడు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, ముల్లేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. టీఎన్‌టీయూసీ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు కుసుమ సూర్యమోహనరావు ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే ఆనందరావుతో పాటు నాయకులు వలవల శివరావు, పట్నాల రమణ, బాస్కర్ల రామకృష్ణ, గుమ్మళ్ల చిన్నా, తొమండ్రు గోపీ, కొప్పుల బాబి, కూటమి నాయకులు పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, బొంతు బాలరాజు పాల్గొన్నారు. పేరూరు వైజంక్షన్‌లో టీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో కార్మికులకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. దొంగ శ్రీను, డేగల చిన్నా, తాళ్ల సాంబమూర్తి, రొక్కాల నాగేశ్వరరావు, నాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద శీలం వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పత్సమట్ల సత్యనారాయణరాజు సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. వనచర్ల విజయ్‌కుమార్ ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించి మేడే ప్రాముఖ్యతను వివరించారు. రాజుపాలెం, రాణేలంక, ముమ్మిడివరం పారిశుధ్య కార్మికుల కార్యాలయం వద్ద సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. అలాగే బళ్లగేటు సెంటర్‌లోని సీపీఎం కార్యాలయం వద్ద పాము బాలయ్య ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో సకిలే సూర్యనారాయణ మేడే విశిష్టతను వివరించారు. దొమ్మేటి వీరరాఘవులు, నిమ్మకాయల వెంకటేష్, దొమ్మేటి వీరంశెట్టి, సానబోయిన మనోహర్, విత్తనాల ఏడుకొండలు, పలివెల రాంబాబు, కాకి రామం, గంజా కృపావరం పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెట్టా శివప్రసాదరావు, కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఎన్.అరుణ్‌కుమార్, వి.వెంకటేశ్వర్లు, కె.గోవిందరాజు, ఆర్.అరుణ, ఎ.సత్తిబాబు, కె.శివ, వి.ప్రసాద్, వి.వెంకటేశ్వరరావు, ఎస్.రామరాజు, జి.ప్రదీప్, ఎస్.అజయ్‌కుమార్, జి.రమేష్, సీహెచ్ వెంకటేశ్వరరావు, జి.చందూ, డి.ప్రసాద్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీఎన్‌టీయూసీ కార్యదర్శి బూరగ కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో నక్కా రామకృష్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణకుమార్, తాడి నరసింహారావు, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, ఉంగరాల వెంకటేశ్వరరావు, రెడ్డి శ్రీను, మెండి కమల, నిమ్మకాయల విస్సు, కుంచే శ్రీను, కంచర్ల సురేష్, గోదశి గణేష్ పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): గోడి తాళ్ల సరస్వతిముత్యాలు చారిటబుల్ ట్రస్టు తరపున విశ్రాంత ఐటీ కమిషనర్ తాళ్ల సత్యనారాయణమూర్తి ఆటో కార్మికులకు మేడే సందర్భంగా కాకి చొక్కాలు పంపిణీచేసి మిఠాయిలు పంచారు. కోదండరామ ఆటో యూనియన్ కార్మికులు తాళ్ల సత్యనారాయణమూర్తిని సన్మానించారు. పడుచూరి చిన్నా, డేగల చిన్నా, దొంగ శ్రీను, చింతపల్లి సుబ్బారావు, పొలమూరి వేమలరావు, ఎం.చంద్రశేఖర్, పి.రమేష్, గునిశెట్టి చినబాబు, నాతి శ్రీనివాసరావు, రొక్కాల నాగేశ్వరరావు, తాళ్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): వాడవాడల మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. 108 రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. 104 జిల్లా జనరల్ సెక్రటరీ పితాని త్రిమూర్తులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బి.లలితాకుమారి, ఆశా వర్కర్స్ బీర ఎస్తేరురాణి, భవన నిర్మాణ కార్మికులు పితాని వెంకటేశ్వరరావు, గోసంగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి): మండలంలో 16 ప్రాంతాల్లో మేడే సందర్భంగా కార్మిక పతాకాలను ఆవిష్కరించారు. కాట్రేనికోన, పల్లంకుర్రు భవన నిర్మాణ కార్మిక సంఘాలు, శ్రీసూర్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, కొబ్బరి వలుపు, దింపు, అంగన్వాడీ, ఆశ, మిడ్డే మీల్ వర్కర్స్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, విత్తనాల రాంబాబు, బడుగు భీమేశ్వరరావు, గంజా సత్తిబాబు, విప్పర్తి మోహన్‌రావు, కృష్ణ, మహేశ్వరి, దుర్గ, మొల్లేటి వెంకటలక్ష్మి, వజ్రపు వెంకటరమణ, కర్రి శ్రీనివాస్‌వర్మ, మరిడేష్, వనచర్ల రాంబాబు, రేవు వెంకటరమణ పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): కార్మికులు కష్టపడితేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. పి.గన్నవరంలో కొబ్బరి ఒలుపు ఎగుమతి, దిగుమతి కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమక్షంలో కేక్ కట్‌చేసి పంచారు. కార్మిక సోదరులను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సన్మానించారు. వడ్రంగి మేస్త్రీల మండల సంఘం, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జెండాలు ఆవిష్కరించి స్వీట్లు పంచారు. ఆయా కార్యక్రమాలలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, షేక్ దొరబాబు, యడ్ల ఏసు, తాటికాయల శ్రీనివాసరావు, తాటికాయల వెంకటేష్, నేలపూడి రామకృష్ణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): మేడే వేడుకలు గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఉప్పలగుప్తంలో సీఐటీయూ నాయకురాలు కె.బేబీగంగారత్నం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహిళా కార్మికులు కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సరిపల్లిలో సర్పంచ్ గెడ్డం స్వరూపాసురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉపాధి హామీ సీనియర్ మేట్స్ దేవరపల్లి తాతారావు, గెడ్డం బాబులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బడుగు సుమ, క్షేత్ర సహాయకుడు ఇంజే సుధాకర్, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): మండలంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు బస్టాండు కూడలిలో ఆటో యూనియన్ నిర్వహించిన వేడుకల్లో స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా పలుచోట్ల మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): రాజోలులో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటాననిన్నారు. అనంతరం శ్రీకుంతలేశ్వరి అమ్మవారి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవ రాజేంద్రప్రసాద్, చాగంటి స్వామి, సూరిశెట్టి శ్రీనివాసరావు, గుండాబత్తుల తాతాజీ, పినిశెట్టి బుజ్జి, కడలి వెంకటరమణారావు, కసుకుర్తి త్రినాథస్వామి, కసుకుర్తి శ్రీలక్ష్మి, చెల్లింగి జాంబవతి తదితరులు పాల్గొన్నారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాంలోని వివిధ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నల్ల చెరువు వద్ద ఉన్న యానాం శ్రీషిరిడి సాయి మిషన్ వర్కర్స్ యూనియన్, యానాం గాయత్రి రైస్‌మిల్లు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించారు. యానాం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో సీపీఐ, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గొంది గ్రామంలో మండల కార్యదర్శి గెడ్డం ప్రభాకరరావు అధ్యక్షతన స్మారక స్థూపం పునర్నిర్మాణం జరిగిన సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి గొంది గ్రామ పంచాయతీ వద్ద దంతులూరి జగన్నాథరాజు విగ్రహానికి పూలమాలలువేసి ఆయన చేసిన త్యాగాలు కొనియాడారు. శాంతినగర్ స్థూపం వద్ద దొండపాటి బనోజీ అధ్యక్షతన జిల్లా కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. కేశవదాసుపాలెం గ్రామంలో కాల్వమొగ సెంటర్, ప్రకాశపురం దండుపుంత వద్ద, సాయిబాబా గుడి వద్ద సీపీఐ, సీపీఎం, యూటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలుచేసి మేడే వేడుకలు జరిపారు. కార్యక్రమంలో మేడిది మోహన్, జంపన ప్రసాదరావు, చెల్లుబోయిన గంగిశెట్టి, చెల్లుబోయిన వెంకటశెట్టి, నల్లి మోహనరావు, వాకపల్లి చిట్టిబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన తాతారావు, తాడి వెంకటేశ్వర్లు, దొండపాటి నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.




రాజోలులో మేడే వేడుకల్లో మాట్లాడుతున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, అంబాజీపేటలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న కార్మికులు

ఆయుష్మాన్ భారత్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి


ఎంపీ హరీష్‌మాధుర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్, మే 1(ఆంధ్రజ్యోతి): ఆయుష్మాన్‌భారత్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి వేలాది కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ యూనియన్ నాయకులు గురువారం అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను గ్రామీణ ప్రాంతాల్లోని ఉప కేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, అయితే ఆరేళ్లగా ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,032 మంది ఉద్యోగులకు భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు ఎన్.నిరంజన్, ప్రధాన కార్యదర్శి బి.సందీప్‌కుమార్, కోఆర్డినేటర్ ఎస్.వినోద్‌కుమార్ నాయకులు విజ్ఞప్తిచేశారు. తొలుత కలెక్టరేట్ వద్ద ధర్నా శిబిరం నిర్వహించారు. అనంతరం నల్లవంతెన వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. దాంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎ.సాయిశంకర్, పి.మనోహర్, జల్లి వెంకటేష్, హిమజ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూనిస్ట్ వినోద్‌కు బాపు-రమణ పురస్కారం



అంతర్వేది, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా సంస్కృతిశాఖ, సత్కళాభారతి హాస్యానందం సంయుక్తంగా ప్రతీ సంవత్సరం తెలుగు కార్టూనిస్టు దినోత్సవం సందర్భంగా మే 20న ఏర్పాటుచేసిన ప్రతిష్ఠాత్మక బాపు రమణ పురస్కారానికి ప్రముఖ కార్టూనిస్టు, సఖినేటిపల్లి చింతావారిపేటకు చెందిన ఉపాధ్యాయుడు కార్టూనిస్ట్ వినోద్ 2025వ సంవత్సరానికి ఎంపికైనట్టు తెలిపారు. మే 25వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో నగదు బహుమతి, ప్రశంసా పత్రంతో సత్కరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, రాజేంద్రప్రసాద్‌తో పాటు రాజకీయ ప్రముఖులు హాజరవుతారన్నారు. 30ఏళ్ల నుంచి కార్టూన్లు గీస్తున్న వినోద్ ఇంత వరకు 10వేల కార్టూన్లతో పాటు 142 అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రఅవార్డులను గెలుచుకున్నారని తెలిపారు.

ఐటీఐలో అడ్మిషన్లు ప్రారంభం

యానాం, మే1(ఆంధ్రజ్యోతి): యానాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో 2025-26 ఏడాదికి వివిధ ట్రేడ్లలో ఈనెల 9వ తేదీ నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని ప్రిన్సిపాల్ చింతపల్లి కృష్ణ సుధాకర్ తెలిపారు. యానాం ప్రాంతానికి చెందిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసంవత్సరంలో బాలికలకు కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీలో ఏడాది కోర్సు, బాలురకు వైర్‌మెన్, మెకానిక్‌మోటార్ వెహికల్ రెండేళ్ల కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వివరాలకు ఐటీఐ కార్యాలయం పని దినాల్లో, 0884-2951001, 9491441164 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎంపీడీవోల సంఘ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణమోహన్



అల్లవరం, మే 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా యూనియన్ అధ్యక్షునిగా అల్లవరం ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షునిగా కె.సత్యనారాయణమూర్తి (మండపేట), ప్రధాన కార్యదర్శిగా కేవీ ప్రసాద్ (పి.గన్నవరం), కోశాధికారిగా బీకేఎస్ఎస్‌వీ రామన్ (ఆత్రేయపురం), ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు (మామిడికుదురు), మహిళా కార్యదర్శిగా కె.పద్మజ్యోతి (రామచంద్రపురం), జాయింట్ సెక్రటరీగా ఎస్వీ చలం(కాట్రేనికోన) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఎంపీడీవోల సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్‌ను అల్లవరం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు అభినందించారు.

కార్మికుల సంక్షేమానికి చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే చినరాజప్ప


మాజీ ఎంపీ బుచ్చిమహేశ్వరరావు జన్మదిన వేడుకల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు

ఉప్పలగుప్తం, మే 1(ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం అమలాపురం మాజీ ఎంపీ, టీడీపీ నాయకుడు ఏజేవీబి మహేశ్వరరావు జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన మేడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో కార్మికులకు కనీస ఉపాధి లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు, వివిధ పార్టీల ప్రముఖులు బుచ్చిమహేశ్వరరావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరీపురుషోత్తం, కూటమి నాయకులు ఆకుల వెంకటరమణ, సాకా రాంబాబు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, కంకటాల రామం, ఏవీ కృష్ణారావు, సత్తి వెంకటరత్నంతో పాటు గెడ్డం సురేష్‌బాబు, పినిపే జయరాజ్, తిక్కిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

ముమ్మిడివరం, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు పేర్కొన్నారు. కొమానపల్లిలో గురువారం జరిగిన పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వాలు పొందినవారికి గుర్తింపు కార్డులను అందించారు. పార్టీజిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పొద్దోకు నారాయణరావు, అర్థాని శ్రీనివాసరావు, కుంచనపల్లి నారాయణరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

ముమ్మిడివరం, మే 1(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన ముమ్మిడివరం మండలం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థిని జగడం అనూష (582)ను షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం గురువారం ఘనంగా సత్కరించింది.

ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలి

పి.గన్నవరం, మే 1(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. పి.గన్నవరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరుతూ మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో వైసీపీ నాయకులు వినతిపత్రం అందించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, మందపాటి కిరణ్‌కుమార్, పీకే రావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, అడ్డగళ్ల వెంకటసాయిరామ్, నక్కా చినవెంకటేశ్వరరావు, కుడిపూడి విద్యాసాగర్, విత్తనాల శేఖర్, దొమ్మేటి శివరామ్, పితాని నరసింహరావు, దొమ్మేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

యర్రంశెట్టి పరిశోధనా పత్రానికి అవార్డు

మామిడికుదురు, మే 1 (ఆంధ్రజ్యోతి): మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ యర్రంశెట్టి విజయ్‌సత్యప్రసాద్ సమర్పించిన పరిశోధనా పత్రానికి ఉత్తమ అవార్డు లభించింది. అహ్మదాబాద్‌కు చెందిన జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ జర్నల్‌లో యర్రంశెట్టి సమర్పించిన ది సింబయోటిక్ రిలేషన్ షిప్స్ బిట్వీన్ ఎలక్ట్రానిక్స్ వైపై ఇన్ డ్రైవింగ్ మోడరన్ టెక్నాలజీ పరిశోధనా పత్రం అత్యుత్తమ రీసెర్చ్ పేపరు అవార్డును కైవశం చేసుకుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రముఖ పరిశోధకులు సమర్పించిన రీసెర్చ్ పేపర్లలో యర్రంశెట్టి సమర్పించిన రీసెర్చ్ పేపరులో 93శాతం నూతన అంశాలను చేర్చిన కారణంగా ఎడిటోరియల్ బోర్డు సభ్యులు ఈఅవార్డుకు ఎంపిక చేశారు.

విద్యార్థులకు సత్కారం

అమలాపురం రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల విద్యాశాఖ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన అమలాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.నాగలాస్య 587మార్కులు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని టి.హెబ్సిబా 585మార్కులు, మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.సూర్యశ్రీనివాస్ 583మార్కులు సాధించగా వీరిని అమలాపురం ఉపవిద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను సత్కరించి మెమెంటోలను డీవైఈవో గుబ్బల సూర్యప్రకాశం అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నరెళ్ల దుర్గాదేవి, హెచ్ఎంలు ఎస్.రాజరాజేశ్వరి బి.సీతామహాలక్ష్మి, కాశి ఘనసత్యనారాయణ, గుబ్బల నాగసత్యనారాయణ, టీవీఎస్ఎన్ మూర్తి, రెహ్మాన్, పీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయాలు ఆధ్యాత్మికతకు సోపానాలు

అయినవిల్లి, మే1 (ఆంధ్రజ్యోతి): ఆలయాలు ఆధ్యాత్మిక సోపానాలని, దేవాలయాల ద్వారా ఆధ్యాత్మిక శాంతి పెరుగుతుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గురువారం విలస గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందించనున్నట్టు ఆయన హామీ ఇచ్చారు.

అర్హులందరికీ పింఛన్లు

పి.గన్నవరం, మే 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అర్హులందరికీ పింఛన్ అందిస్తున్నామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. పి.గన్నవరంలో పలువురు వృద్ధులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎమ్మెల్యే పింఛన్ అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల వీరవెంకటసత్యనారాయణమూర్తి, వీఆర్వో కోరుకొండ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేపలవేట భృతి పెంపుపై మత్స్యకారుల సంబరాలు



కాట్రేనికోన, మే 1(ఆంధ్రజ్యోతి): చేపల వేట నిషేధ భృతి రెట్టింపు చేయడం పట్ల మత్స్యకారులు సంబరాలు జరుపుకున్నారు. మత్స్యకార సేవలో పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ గురువారం ఆయన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. బలుసుతిప్ప జలాల్లో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో 100 మెకనైజ్డ్ బోట్లతో, తెలుగుదేశం పార్టీ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, సంగాని వెంకటేష్, దండుప్రోలు సత్యం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం

మలికిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): శంకరగుప్తం డ్రెయిన్‌లో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించినట్టు మలికిపురం ఎస్ఐ పి.సురేష్ తెలిపారు. 5.4అడుగులు ఎత్తు గల వ్యక్తి శరీరంపై బురదతో కూడిన రంగు తెలియని నెక్ బనియన్, సిమెంటు రంగు ప్యాంటు ఉన్నాయన్నారు. ఆచూకీ తెలిసినవారు మలికిపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

డంపింగ్ యార్డు ఏర్పాటుచేయాలి

మలికిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మలికిపురంలో డంపింగ్ యార్డును ఏర్పాటుచేయాలని జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘాల ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్ డిమాండ్ చేశారు. మేర చెత్త, వ్యర్థ పదార్థాలు వేయడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.

బ్రహ్మోత్సవ శోభ

అమలాపురం రూరల్, మే1(ఆంధ్రజ్యోతి): అమలాపురం కిమ్స్ వైద్యకళాశాల ప్రాంగణంలోని శ్రీదేవి భూదేవిసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారిదశమవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించి విద్యుద్దీప కాంతులతో నింపారు. శుక్రవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని కిమ్స్‌చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు-బదరీలక్ష్మి తెలిపారు. తొలిరోజుమాడుగుల నాగఫణిశర్మ ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందన్నారు.

హోమియోతో అన్ని వ్యాధులకు చికిత్స


అమలాపురంలో హోమియో ఆసుపత్రిని ప్రారంభిస్తున్న జాతీయ వైద్య నిపుణుడు డాక్టర్ బీఎస్ మోహన్

అమలాపురంటౌన్, మే1(ఆంధ్రజ్యోతి):హోమియోపతి వైద్య విధానంలో అన్నిరకాల వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉందని జాతీయ వైద్య నిపుణుడు డాక్టర్ బీఎస్ మోహన్ తెలిపారు. అమలాపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన సమగ్ర హోమియో క్లినిక్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్ప, దీర్ఘకాలిక వ్యాధులకు ఏవిధమైన సైడ్ ఎఫెక్ట్‌లేని చికిత్స హోమియో వైద్యంలో ఉందన్నారు. డాక్టర్ విస్సా ఎస్.దయానిధితో పాటు వాసు, ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శి సరిదే సత్యపల్లంరాజు, రాష్ట్ర నాయకుడు నాగిరెడ్డి శివప్రసాద్ పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.4.17 లక్షలు

ఆత్రేయపురం, మే 1(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,17,561 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. చంటి పిల్లలతో పలువురు తులాభారం నిర్వహించారు.

తిరునక్షత్ర ఉత్సవాలు: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఐదురోజుల పాటు నిర్వహించిన తిరునక్షత్ర ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఆళ్వార్ సన్నిధిలో మేల్కొలుపు, నీరాజన మంత్రపుష్పం, ద్రవిడ వేద పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం రామానుజ ఆళ్వార్ పల్లకి మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆయా ఏర్పాట్లను ఈవోతో పాటు, సిబ్బంది పర్యవేక్షించారు.

విజయవంతంగా సాగుతున్న వేసవి శిక్షణ తరగతులు



రావులపాలెం జడ్పీ బాలికల పాఠశాలలో శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న డీఈవో సలీంబాషా

రావులపాలెం, మే 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వేసవి శిక్షణ తరగతులు విజయవంతంగా సాగుతున్నాయని డీఈవో డాక్టర్ సలీంబాషా అన్నారు. రావులపాలెం జడ్పీ బాలిక పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి తరగతులను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, రావులపాలెం, మండ పేట, ఏడిద, రామచంద్రపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. గతనెల 24న ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులు ఈ నెల 10 వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆర్.నాగకుమార్, బి.శ్రీనివాసరాజు, హెచ్ఎంలు జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు శిక్షణ

ఆత్రేయపురం, మే 1(ఆంధ్రజ్యోతి): వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో నాల్గవ రోజు గురువారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాసంపై విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ సీహెచ్వీ సుబ్బరాజు కథల రూపంలో తెలిపారు. జనరల్ నాలెడ్జ్ అంశాలపై విశ్రాంత ఉపాధ్యాయుడు కల్లేపల్లి రత్నంరాజు విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారి తంబా నమ్మశివాయ పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు.



ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో విజ్ఞాన తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

ద్వారపూడి బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

మండపేట, మే 1(ఆంధ్రజ్యోతి): ద్వారపూడి బస్టాండ్ వద్ద ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం వాటర్ ప్యూరిఫైర్‌తో పాటు, ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ట్రస్టు తరఫున వ్యవస్థాపకుడు సుంకర నాని నేతృత్వంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ద్వారపూడికి చెందిన జట్టు కార్మిక సంఘ నాయకులు డి.సత్యనారాయణ, ఎం.శ్రీను, వేంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా ప్రారంభించారు. తమ తండ్రి దివంగత సుంకర వెంకటరమణ పేరిట దీన్ని ఏర్పాటు చేశామని ట్రస్టీ నాని తెలిపారు.



ద్వారపూడి బస్టాండ్‌లో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కార్మికులు

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ల



ఏడిదలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండపేట, మే, 1(ఆంధ్రజ్యోతి) కూటమి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతినెలా 1న పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్టు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఏడిదలో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీలో నూతనంగా మంజూరైన పింఛన్ లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొనా సత్యనారాయణ, వార్డు ఇన్‌చార్జిలు బి.రామకృష్ణ తదితరుల సారథ్యంలో వార్డులో పింఛన్ల పంపిణీ నిర్వహించారు.

పీఎంశ్రీ పనులను వేగవంతం చేయాలి

రావులపాలెం, మే 1(ఆంధ్రజ్యోతి): పీఎంశ్రీ ఫేజ్-1లో మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సమగ్రశిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. వెదిరేశ్వరం జడ్పీ పాఠశాలలో జరుగుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. పాఠశాలలో నిర్మించాల్సి ఉన్న పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాల్సిందిగా హెచ్ఎం కె.నందిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ సుబ్బాయమ్మలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంశ్రీ పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈయన వెంట ఎంఈవో బి.శ్రీనివాసరాజు, సీఆర్పీ మల్లేశ్వరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు

రాయవరం, మే 1(ఆంధ్రజ్యోతి): రాయవరం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వలంటరీ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెలగల ఫణికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని శ్రీభక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల నేతలు ప్రారంభించారు. కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య బృందం 160 మందికి కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేయడంతో పాటు కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో కాంచన అగర్‌బత్తి అధినేత సత్తి వీరరాఘవరెడ్డి, వార్డు మెంబరు లంక చందు, శ్రీభక్తాంజనేయ భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు కర్రి తాతారావు, సంఘ నేతలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ద్రాక్షారామ, మే1(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాల 1989-1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను వారు సత్కరించారు. సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



పీవీఆర్ ఉన్నత పాఠశాల 1989-1994 బ్యాచ్ విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె.గంగవరం, మే 1(ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం కొత్త బ్రేకర్స్ ఏర్పాటు చేయనున్నందున విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ రామచంద్రపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు, కె.గంగవరం ఏఈ భాస్కర కుమార్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం

• మేడే వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు • కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



మండపేట మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, మే 1(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మండపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఎగురవేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రతినిధి వాదా ప్రసాదరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, గడి రాంబాబు, జి.



రాయవరంలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నేతలు

తాతంరాజు, పలువురు పార్టీనేతలు పాల్గొన్నారు.

● మండపేట మండలం కేశవరంలో చైతన్య బిల్డింగ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. దీనికి మండపేట లేబర్ అధికారి కె.శివనాగేశ్వర రావు హాజరై మే డే ప్రాధాన్యత తెలిపారు. అనంతరం మే డే పతాకాన్ని ఎగుర వేశారు.

ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు: మే డే సందర్భంగా వైసీపీ మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కార్మికు



కె.గంగవరం బస్టాండ్ సెంటర్‌లో మేడే వేడుకలు

లకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

సీఐటీయు ఆధ్వర్యంలో: మండపేటలో గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు



మండపేట మేడే వేడుకల్లో మాట్లాడుతున్న రైతుకూలి సంఘం నాయకురాలు టాన్యా

జరిపారు. మున్సిపల్ కార్యాలయం స్థూపం వద్ద జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు డాక్టర్ చల్లా రవికుమార్, సీఐటీయూ నాయకురాలు కె.కృష్ణవేణి, కె.నరేంద్ర కుమార్, కె.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఒప్పంద కార్మికుల ఆధ్వర్యంలో: మండపేట మున్సిపల్ విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల ఆధ్వర్యంలో బూరగుంట చెరువు వద్ద పలువురు మేడే వేడుకలను జరిపారు. కార్మిక సంఘ నాయకుడు పాలపర్తి సుబ్బరాజు సారథ్యంలో నిర్వహించారు.

ద్వారపూడిలో: ద్వారపూడిలో జట్టు కార్మికులు మేడే వేడుకలను జరుపుకున్నారు. పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను జరిపారు.

హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు: కార్మికుల హక్కుల కోసం పోరాడాలని అఖిల భారత రైతుకూలి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షురాలు పి.టాన్యా కార్మికులకు పిలుపునిచ్చారు. మేడేను పురస్కరించుకుని సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన జరిపారు. దేశంలోని ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆమె ఆరోపించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు చీకట్ల వేంకటేశ్వరరావు, నల్లా శ్రీను, కంబాల సతీష్, గంధం సత్తిబాబు, చింతా రాజారెడ్డి, సత్యనారాయణ, పీడీఎస్‌యూ నాయకుడు సిద్దు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

వామపక్షాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో: మండపేటలోని కరాచి సెంటరులో వామపక్షాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పలువురు స్థూపం వద్ద జెండా ఎగురవేశారు. సీపీఐ నాయకుడు సి.దొరబాబు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు దూళి జయరాజు తదితరులు పాల్గొన్నారు. సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో పలుచోట్ల మేడే వేడుకలు నిర్వహించారు. ఆలమూరు మెయిన్ రోడ్డులో ఉన్న స్థూపం వద్ద మేడే వేడుకలను కమ్యూనిస్టు నాయకుల అధ్వర్యంలో నాయకులు కొండే రామకృష్ణ, శ్యామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఆలమూరు యూటీఎఫ్, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో మేడే వేడుకలు ఆయా కార్యాలయాల వద్ద నిర్వహించారు.

రాయవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో మే డే వేడుకలు నిర్వహించారు. రాయవరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి జెండా ను ఆవిష్కరించి మాట్లాడారు. తొలుత రాయవరంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి మహేంద్రవాడ రోడ్డులో మానవహారం జరిపారు. గ్రామ స్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.కృష్ణకుమారి, వై.పద్మావతి, సీహెచ్ సత్యవేణి, ఎం.కమల, నూకరత్నం, బి.కమల, జి.దుర్గ తదితరులతో పాటు శ్రీభక్తాంజనేయ భవన నిర్మాణ సంఘం కార్మికులు, ది ఎలక్ట్రిషియన్స్ అండ్ ప్లంబర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): కె.గంగవరం బస్టాండ్ సెంటర్‌లో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. మేడే జెండాను న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వెంటపల్లి భీమశంకరం ఎగురవేశారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వి. భీమశంకరం, బి.సిద్దూ మాట్లాడారు. కూటమి నాయకులు నేమాని సత్యనారాయణ, చిర్రా రాజ్‌కుమార్ పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతా రాజారెడ్డి, కె.చిన్నారావు తదితరులతో పాటు, ఉపాధి హామీ పథకం కార్మికులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో మేడే వేడుకలను గురువారం నిర్వహించారు. పడమరఖండ్రిక, అంగరలో తోరాటి లక్ష్మణమూర్తి విజ్ఞాన కేంద్రం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో యూటీఎఫ్ నాయకులు, భవన నిర్మాణ, ఆటో, ఎలక్ట్రికల్ తదితర కార్మికులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. అంగరలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జువ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇళ్ళూరి సూరిబాబు, ఎంఎస్ఎన్ మూర్తి, జీవీ భీమేశ్వరరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బేబి రాణి, జానకీదేవి, ఆశా కార్యకర్తలు, తాపీమేస్త్రీలు, ప్లంబింగ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలమూరు మెయిన్ రోడ్డులో మేడే వేడుకలు

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): మేడేను పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం వద్ద మేడేను జెండాను ఆవిష్కరించారు. పాత బస్టాండ్ సెంటర్లో పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బూసి జయలక్ష్మి పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు రాకుర్తి వెంకటేశ్వరరావు, పాలంగి దుర్గారావు, యెలిశెట్టి వెంకటరమణ మూర్తి, బండారు ఆంజినేయులు, ముద్రగడ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ), (ఆంధ్రజ్యోతి): మేడే వేడుకలు రామచంద్రపురంలో గురువారం నిర్వహించారు. లారీ మోటార్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయుసీ పతాకాన్ని డాక్టర్ చెలికాని స్టాలిన్ ఆవిష్కరించారు. మున్సిపల్ కార్మికుల కాలనీ, రెల్లివీధిలో ఏఐటీయుసీ పతాకాన్ని సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు వి.గోపాలరావు ఆవిష్కరించారు. బీరు ఫ్యాక్టరీ వద్ద ఎన్.శ్రీను, ఆర్టీసి ఎస్ఎంయు కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి.సత్తిబాబు, మున్సిపల్ కా



రావులపాలెంలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ర్యాలయం వద్ద వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బండి సత్య నారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ప్రజానాట్య మండలి నాయకులు ప్రేమానందం, ఎస్.శారదాదేవి, కె.చంద్రరావు, గోవిందరావు, వి.రాంబాబు, సరోజ, లారీ ఓనర్స్ యూనియన్ నాయకులు గన్నమని చక్రవర్తి, టి.శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వడ్డాది రాజు, ఎం.గోపి, బీరు ఫ్యాక్టరీ వర్కర్స్‌యూనియన్ నాయకులు తోట సూరిబాబు, కె.వరప్రసాద్, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డీఎం.రావు, సీహెచ్ నాగరాజు, సినీనటి ద్రాక్షారామ సరోజ, పలువురు కార్మికులు పాల్గొన్నారు. పాతబస్టాండు సెంటర్ వద్ద సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు బి.సిద్దూ, సుఖీభవ చారిటబుల్ ట్రస్టు నాగిరెడ్డి వెంకన్న జెండా ఆవిష్కరించారు.

ద్రాక్షారామ, (ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. యనాం రోడ్డులో భీమేశ్వర గూడ్స్ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద మేడే జెండాను సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు వెంటపల్లి భీమశంకరం, యూనియన్ అధ్యక్షుడు పాండు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దూ, ఐఎఫ్‌టీయు నాయకులు చింతా రాజా



కపిలేశ్వరపురం మండలం అంగర మేడే వేడుకల్లో పాల్గొన్న యూటీఎఫ్ తదితర నాయకులు

రెడ్డి, గూడ్స్ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాలిక సత్తిబాబు, వీరాంజనేయులు, ధనరాజు, పి.శ్రీనివాసు, పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు మీసాల సత్యనారాయణ, చిన్నారావు, వేలిగారపు సత్యనారాయణ, రిక్షా కార్మికులు పులుగు రామచంద్రరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు కార్మికులకు మంత్రి చేయూత

రామచంద్రపురం(ద్రాక్షారామ), (ఆంధ్రజ్యోతి): కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇద్దరు కార్మికులకు మంత్రి చేయూతనందించారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరఫున రామచంద్రపురానికి చెందిన మందపల్లి రాముడుకు చెప్పుల వ్యాపారం చేసుకునేందుకు బడ్డీ చేయించి ఇచ్చారు. అనుసూరి తులసి అనే మహిళకు కిళ్లీకొట్టుషాపు నిమిత్తం బడ్డీ తయారు చేయించి అందచేశారు.



రామచంద్రపురంలో లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): రావులపాలెంలో టింబర్ అండ్ సామిల్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పోతంశెట్టి కనికిరెడ్డి, దుళ్ళ వెంకటేశ్వర్లు, గుమ్మడి సత్యనారాయణతో పాటు పలువురు నివాళులర్పించారు. అనంతరం మేడే వేడుకలు జరిపారు.



రామచంద్రపురంలో రాముడుకు బడ్డీషాపు అందచేస్తున్న మంత్రి సుభాష్

ఎంపీడీవోల సంఘ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణమోహన్



అల్లవరం, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అంబేడ్కర్ కోనసీమ జిల్లా యూనియన్ అధ్యక్షుడిగా అల్లవరం ఎంపీడీవో బీవీఎస్ఎస్ కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా కె.సత్యనారాయణమూర్తి (మండపేట), ప్రధాన కార్యదర్శిగా కేవీ ప్రసాద్ (పి.గన్నవరం), కోశాధికారిగా బీకేఎస్ఎస్‌వీ రామన్ (ఆత్రేయపురం), ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు (మామిడికుదురు), మహిళా కార్యదర్శిగా కె.పద్మజ్యోతి (రామచంద్రపురం), జాయింట్ సెక్రటరీగా ఎస్వీ చలం(కాట్రేనికోన) ఎన్నికయ్యారు. ఎంపీడీవోల సంఘ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణమోహన్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు అభినందించారు.

చెరువుల ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చెరువును స్వాధీనం చేసుకున్న అధికారులు

మండపేట, మే 1(ఆంధ్రజ్యోతి): కేశవరంలో ప్రభుత్వానికి చెందిన పంచాయతీ చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కె.మురళీకృష్ణ గురువారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలకు గురైన బీముడి చెరువు, 2.17 ఎకరాలను ఏప్రిల్ 30న అధికారులు సర్వే చేసి స్వాధీనం చేసుకున్నారని మురళీకృష్ణ తెలిపారు. కోట్లాది రూపాయల విలువ చేసే చెరువును పంట చేనుగా మార్చిన వ్యవహారంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

91శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

రాయవరం, మే 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని 12 గ్రామాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ గురువారం నిర్వహించారు. మండలంలోని 12 గ్రామాల్లో 9,961 మంది వివిధ రకాల పింఛన్‌దారులు ఉండగా 9097 మందికి సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎన్.కీర్తి స్పందన తెలిపారు. సచివాలయ ఉద్యోగులతో పాటు కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి పంపిణీలో పాల్గొన్నారు. రాయవరంలో జరిగిన కార్యక్రమంలో ఉండవిల్లి రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



డాక్టరేట్ అందుకుంటున్న ఆదిత్యారెడ్డి

ఆదిత్యారెడ్డికి డాక్టరేట్

రావులపాలెం, మే 1(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవా సంఘాల ఐక్యత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేసినందుకు రావులపాలానికి చెందిన కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘ పీఆర్వో వెలగల ఆదిత్యారెడ్డికి డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ అందుకున్న ఆయనను కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి తినాధరెడ్డి తదితరులు అభినందించారు.



ఆత్రేయపురం మండలం పేరవరంలో ధాన్యం రాశులకు బరకాలు కప్పిన దృశ్యం

నత్తనడకగా ధాన్యం కొనుగోళ్లు

• కల్లాలోనే ధాన్యం • వాతావరణ మార్పులతో కలవరపడుతున్న రైతులు

ఆత్రేయపురం, మే 1(ఆంధ్రజ్యోతి): పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడంతో కల్లాలోని ధాన్యం రాశులకు బరకాలు కప్పి దిక్కుతోచని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. మండలంలోని 17 గ్రామాల్లో సుమారు 5500 ఎకరాలలో రైతులు వరిసాగు చేశారు. వరినూర్పిడులు జరిపి రైతు సేవా కేంద్రాలకు ధాన్యాన్ని తరలించారు. ప్రభుత్వం ధాన్యం అమ్మిన 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో సొమ్ము చేస్తోంది. ప్రస్తుతం 50 శాతం పైబడి వరి నూర్పుడులు పూర్తయ్యాయి. 17 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించగా 12వేల టన్నుల ధాన్యం మాసుళ్లు అయ్యింది. ఇప్పటికే 5,400 టన్నుల ధాన్యాన్ని కొనుగోళ్లు చేయగా 7వేల టన్నుల ధాన్యం కల్లాల్లోనే ఉంది. ప్రభుత్వ లక్ష్యం మేరకు కొనుగోళ్లు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కె.అచ్చెన్నాయుడుని విజయవాడలో కలిశారు. కొత్తపేట నియోజకవర్గంలోని 4 మండలాల్లో 95,568 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని, ప్రభుత్వ లక్ష్యం 30625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి తెలిపారు. లక్ష్యాన్ని పెంచి 40,138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సివిల్ సప్లయి ఎండీని కలిసి కొనుగోళ్లు చేపట్టాలని కోరారు.

కులగణన చారిత్రాత్మక నిర్ణయం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యానందం

కొత్తపేట, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ కులగణన చేపట్టాలనే నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం అన్నారు. గురువారం వానపల్లిలో శభాష్ మోదీ కార్యక్రమం నిర్వహించారు. సబ్‌కాసాత్, సబ్‌కా వికాశ్ కార్యక్రమం బీజేపీ ప్రధాన కార్యదర్శి ఇళ్ళ పల్లంశెట్టి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొలకోటి వెంకటేశ్వరరావు, అన్యం సత్యనారాయణ, కోటిపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిరండి

రామచంద్రపురం(ద్రాక్షారామ), మే 1(ఆంధ్రజ్యోతి): అమరావతిలో ప్రధాని మోదీ పర్యటనకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి పలివెల రాజు కోరారు. అమరావతి పనుల పునఃప్రారంభం, శంకుస్థాపన అనంతరం జరిగే రోడ్ షో, బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి తరలి రావాలని కోరారు.